## ప్రజా సంక్షేమం కోసం పుట్టిన పార్టీ వైఎస్ఆర్సిపి

**-పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తాం...**

**-పార్టీ 15వ ఆవిర్భావ కార్యక్రమంలో వంగా గీతా విశ్వనాథ్**



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** అట్టడుగు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీఅని, నిరంతరం ప్రజా సంక్షేమంకోసం పరితపించే నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వంగా గీతావిశ్వనాథ్ అన్నారు. వైఎస్ఆర్సిపి 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా... స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తల మధ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పేదల పక్షాన నిలిచే పార్టీ వైఎస్ఆర్సిపి అని,అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం ఆలోచించే వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. వైఎస్ఆర్సిపి పాలనలో, జగన్మోహన్ రెడ్డి నూతన

- తరువాయి 2లో..



## గ్రామాల అభివృద్ధే

## కూటమి ప్రభుత్వ

# ధ్యేయం

**- మంత్రి నాదేండ్ల**





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో :**

అభివృద్ధి ప్రతి గ్రామానికి.. సంక్షేమం ప్రతి ఇంటికి చేరాలనే కొత్త ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌లు పనిచేస్తున్నట్లు రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు,ఆహార, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.బుధవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం పండూరు గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో మంత్రినాదెండ్ల మనోహర్..కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ,జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కుడా చైర్మన్ తుమ్మలబాబు,పౌరసరఫరాల అధికారులు, ఇతర ప్రజాప్రతినితో కలిసి పాల్గొన్నారు. తొలుత పండూరు గ్రామంలోని పౌరసరఫరాల శాఖకు సంబంధించి ఎండియు ఆపరేటర్ ఏ.చిట్టిబాబు పంపిణీ చేస్తున్న నిత్యవసర సరుకులు నాణ్యతను పరిశీలించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పండూరు గ్రామస్తుల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. పింఛన్లు మంజూరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మాణం, కలుషితమైపోయిన పండూరు చెరువును బాగు చేయడంతో పాటు చుట్టూ వాకింగ్ ట్రాక్, స్మశానవాటిక, తమ్మవరం భూములు వంటి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమఅభివృద్ధి కార్యక్రమాలు ఎంతవరకు ప్రజలకు చేరుతున్నాయో, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను తెలుసుకునేందుకు రచ్చబండకార్యక్రమం ఏర్పాటు చేసేమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి ప్రతి గ్రామానికి..సంక్షేమం ప్రతి ఇంటికి చేరాలనే కొత్త ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌లు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. పండూరు గ్రామంలో ఉన్న 1,834 గృహాలకు గాను 1,682 బియ్యం కార్డుదారులకు దీపం-2 పథకం కింద నూటికి నూరు శాతం లబ్ధి పొందుతున్నారన్నారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామ న్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటాన్నారని దినిలో భాగంగా పంచాయతీల అభివృద్ధికి చర్యలు చేపడం జరిగిందన్నారు. ప్రజలకు అవసరమైన తాగునీరు ఇతర అవసరతలను గ్రామ పంచాయతీ ద్వారా ఒక ప్రణాళిక ప్రకారం పని చేయడం జరుగుతుం దన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంపై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని, ప్లాస్టిక్‌బియ్యంఅంటూచేస్తున్న దుష్ప్రచారాల ను నమ్మవద్దని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించాలనే లక్ష్యంతో ఫోర్టుఫైడ్ బియ్యాన్ని కలిపి అందిస్తున్నామ న్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం

- తరువాయి 2లో..

## జిల్లా నుంచి ప్రతిపాదించిన

# హై గ్లో ల్యాబ్ ఆన్ వీల్స్

- మొబైల్ సైన్స్ ల్యాబ్స్ ద్వారా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సాధికారత కల్పించడం లక్ష్యం
- గ్రామీణ విద్యార్థుల్లో సైన్స్ ఎడ్యుకేషన్ యాక్సెస్‌ని మెరుగుపరచడానికి వినూత్న విధానం
- జాతీయ స్థాయిలో షార్ట్ లిస్ట్ చేసిన స్క్రీనింగ్ కమిటీ ఎంపిక
- న్యూ ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన జిల్లా కలెక్టర్ ప్రశాంతి






**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ అటానమస్ కళాశాలలప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన హైగ్లో ల్యాబ్ ఆన్‌వీల్స్ అనే కార్యక్రమము విజయ వంతంగా నడుస్తున్నదని,పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ 2024 లో "హై-గ్లోల్యాబ్ ఆన్ వీల్స్" కోసం ప్రైమ్ మినిస్టర్స్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్‌కోసంపోర్టల్‌లో సమర్పించ బడిన మీఆన్‌లైన్ అప్లికేషన్‌కు సంబంధించి జిల్లా నుంచి పంపిన ప్రతిపాదనకు ఆమోదంలభించడంతో బుధవారం న్యూఢిల్లీలోనీ కాన్ఫరెన్స్ హాల్ ఎలక్ట్రానిక్స్ నికేతన్‌లో స్క్రీనింగ్ కమిటీ ముందు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రదర్శించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులకు చిన్ననాటి నుండి శాస్త్ర సాంకేతిక అంశాలపై జిజ్ఞాస కల్పించేందుకు ప్రయోగాలపై ఆసక్తి కలిగించేందుకు ఇక్కడ శిక్షణ

- తరువాయి 2లో..

## అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాల కోసం

# అదనపు ఆర్థిక సహాయం

- ఎస్సీలు, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిజి లకు లక్ష రూపాయలు
- ఏప్రిల్ 2025 లోగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి అదనపు ఆర్థిక లబ్ధి
- జిల్లాలో 7,108 మందికి చేకూరనున్న లబ్ధి - కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి వెల్లడి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి , జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాతో కలిసి గృహ నిర్మాణ పథకంపై సమీక్షించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2029 నాటికి అందరికీ ఇళ్ళు నిర్మించాలనే ధృఢ నిశ్చయంతో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు. పీఎంఏవై గ్రామీణ్ 1.0, పిఎంఏవై అర్బన్ 1.0లో ఇళ్ళు మంజూరై,ఇంకనూ వివిధదశలలో నిర్మాణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్‌విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులు జివో నెం.9 తేది 10.03.2025 విడుదల చేయడమైనదన్నారు.

- తరువాయి 2లో..

# గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**మొదటిపేజి తరువాయి**

ప్రతి కిలో బియ్యానికి రూ.46.10పైసలు ఖర్చు చేస్తుందని, దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. పౌరసరఫరాల ద్వారా ప్రతినెల బియ్యంతో పాటు పంచదార,రూ.60లకే కందిపప్పును అందిస్తుందన్నారు. భవిష్యత్తులో రాగులు, ఇతర మిల్లెట్స్ కూడా ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

రాష్ట్రంలో తొలిసారిగా మే నెల నుంచి పాఠశాలలు తెరిచే సమయానికి సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి మనోహర్ పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులతో పాటు సంక్షేమ వసతి గృహాలు,అంగన్వాడీ కేంద్రాల్లో ఈ సన్నబియ్యం అందించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 1లక్ష 14వేల మెట్రిక్ టన్నులు రైతులు నుంచి కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో అధికార యంత్రం అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా 220 కోట్లు రూపాయలు ప్రతినెల పింఛన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ నుంచి కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా మే నెలలో రూ.9,600 కోట్లతో తల్లి వందనం పేరుతో 15 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీలో ఒకేరోజు గ్రామసభ నిర్వహించి, గ్రామ సభ తీర్మానాలు చేసి ప్రతి గ్రామంలో కూడా సిమెంట్ రోడ్డు నిర్మాణం ప్రారంభించారని తెలిపారు. 2028 నాటికి ఇంటికి జలజీవన్ మిషన్ పథకం కింద కుళాయిలు ద్వారా తాగు నీరు అందివడం జరుగుతుందని తెలిపారు. మహిళల భద్రత విషయంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవారిని, సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేసేవారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఆదర్శవంతమైన గ్రామంగా పండూరును తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సందర్భంగా తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో 580 మార్కులు సాధించిన పండూరు గ్రామ విద్యార్థి లక్ష్మీదుర్గను మంత్రి మనోహర్ ప్రత్యేకంగా అభినందించారు.

కార్యక్రమంలో కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజలకు ఎంతవరకు చేరుతున్నాయి, ప్రభుత్వ పరిపాలనలో ప్రజలు మార్పు ఏమైనా కోరుకుంటున్నారా, ఇతర ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు పండూరు గ్రామంలో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పండూరు గ్రామంలో చాలావరకు సమస్యలు పరిష్కరించడం జరిగిందని, ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామంలో మూడు సీసీ రోడ్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామంలో ఇంకా సమస్యలు ఉన్నట్లయితే మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లైతే వాటిని పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో వాకలపూడి, కాకినాడ రూరల్, పండూరులో గ్రామాల్లో మూడు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయగా బుధవారం మంత్రి నాదెండ్ల మనోహర్ చేతులు మీదుగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చేందుకు సుమారుగా 500 కుట్టు మిషన్లు వచ్చాయని ఆయన తెలిపారు. పండూరు గ్రామంలో సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నానాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎం.దేవులా నాయక్, డీఎస్వో ఆర్ఎస్.సత్యనారాయణ రాజు, పండూరు ఎంపిటిసి అనంతలక్ష్మి, కాకినాడ రూరల్ మండలం అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ ప్రాంగణ పరిశీలన

కాకినాడ/పిఠాపురం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్పీ...చిత్రాడలోని జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ జరిగే ప్రాంగణమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ మరియు కందుల దుర్గేష్, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో కలిసి ఏర్పాట్లను బుధవారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఈ ట్రాఫిక్ మళ్లింపు విషయాలను తెలియచేశారు.

14వ తేదీ ఉదయం 11.00 గంటల నుండి రాత్రి 11.00 గంటల వరకు జనసేన పార్టీ 12వ ఆవిర్భావ వేడుకలు పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో ఎస్‌బి వెంచర్స్ వద్ద నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనేకమంది ప్రముఖులు హాజరుకానున్నారు. భద్రతా కారణాలతో పాటు ట్రాఫిక్ సౌకర్యార్థం ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్లు చేయబడినవి.

సభ ప్రాంగణానికి రానున్న వాహనాల కోసం చిత్రాడ గ్రామ పరిసరాలలో 9 పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయబడ్డాయి. కాకినాడ వైపు 5 పార్కింగ్ స్థలాలు మరియు పిఠాపురం వైపు 4 పార్కింగ్ స్థలాలు గుర్తించబడినవి. గుంటూరు జిల్లా, తెనాలి, కృష్ణా, పశ్చిమగోదావరి, డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల నుండి వచ్చే వాహనాలు ఉప్పలంక బైపాస్, చీడిగ గ్రామం, ఇంద్రపాలెం, కెనాల్ రోడ్డు, సామర్లకోట, 3 లైట్స్ జంక్షన్, ముత్త గోపాలకృష్ణ ఫ్లై ఓవర్ బ్రిడ్జి, సర్పవరం జంక్షన్, అచ్చంపేట జంక్షన్ మీదుగా చిత్రాడ సభ ప్రాంగణానికి చేరుకోవాలి. ఉత్తర కోస్తా జిల్లాలు (విశాఖపట్నం, అనకాపల్లి, ఎఎస్ఆర్) నుండి వచ్చే వాహనాలు కత్తిపూడి, పిఠాపురం మీదుగా సభ ప్రాంగణానికి చేరుకోవాలి. ఈ.జీ.జిల్లా, ఏలూరు జిల్లా, ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు మరియు రాయలసీమ జిల్లాల నుండి వచ్చే వాహనాలు ఎడిబి రోడ్, రాజానగరం, రంగంపేట, సామర్లకోట, పిఠాపురం మీదుగా సభ ప్రాంగణానికి చేరుకోవాలి.

**ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపు:**

కాకినాడ, కోనసీమ నుండి విశాఖపట్నం వెళ్లే వాహనాలు కాకినాడ–ఇంద్రపాలెం వంతెన, కెనాల్ రోడ్డు, సామర్లకోట, కిర్లంపూడి, ప్రత్తిపాడు మీదుగా ఎన్‌హెచ్–16 కు మళ్లించబడతాయి. విశాఖపట్నం నుండి కాకినాడ, కోనసీమ జిల్లాలకు వచ్చే వాహనాలు కత్తిపూడి నుండి ప్రత్తిపాడు, కిర్లంపూడి, సామర్లకోట, కాకినాడ (కెనాల్ రోడ్డు) మీదుగా మళ్లించబడతాయి. విశాఖపట్నం నుండి కాకినాడ జిల్లా మీదుగా చెన్నై వెళ్లే వాహనాలు ఎన్‌హెచ్–16లో యధావిధిగా ప్రయాణించవచ్చు. చెన్నై నుండి కాకినాడ జిల్లా మీదుగా విశాఖపట్నం వెళ్లే వాహనాలు ఎన్‌హెచ్–16 లో యధావిధిగా ప్రయాణించవచ్చు.

# అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం

**మొదటిపేజి తరువాయి**

జిల్లాలో దాదాపు 7,108 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల గృహాలు వివిధ దశలలో నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. బి.సి.లు 4,852, ఎస్సీలు 2,131, ఎస్టీలు 125 మంది లబ్ధిదారులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీలు, బీసీలు అందరికీ రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిజి (ఆదివాసి గిరిజనులకు) లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు. అయితే వీటి నిర్మాణాలను ఏప్రిల్ 2025 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకొనే దశలవారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారు. ఈ మేరకు లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీ ఎన్.వి.వి.సత్యనారాయణను కలెక్టర్ ఆదేశించారు. అలాగే గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమెనిటిస్, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడంలో నిధుల మంజూరు కొరకు ఏమైన సమస్యలు ఉన్న యెడల సంబంధిత మండల గృహ నిర్మాణ కార్యాలయం, ఎంపిడివో, మున్సిపల్ కమీషనర్లను సంప్రదించాలన్నారు. కావున లబ్ధిదారులు అందరు ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ధి సదవకాశాన్ని వినియోగించుకొని తమ సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం మంజూరి విషయాన్ని శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులకు వివరంగా తెలియజేయాలని ఆయన ఆదేశించారు. ఈ నెల 18 నుండి 25 వరకు ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి వారు ఇళ్లు నిర్మించుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ నెల 20వ తేదీ లోగా లబ్ధిదారులకు ఎఫ్టిఓ జనరేట్ చేయాలని ఆయన ఆదేశించారు. దీనిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని హౌసింగ్ పిడి ఎన్.వి.వి.సత్యనారాయణ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎండిఓ లు, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం పుట్టిన పార్టీ వైఎస్ఆర్సిపి

**మొదటిపేజి తరువాయి**

ఆవిష్కరణలు ఆలోచనలతో... అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని, వాలంటీర్లు సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి తనపై ఉంచిన బాధ్యతను అదే నెరవేరుస్తానని పిఠాపురం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి కార్యకర్తకు తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం... వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కాకినాడలో జరిగే "యువత పోరు" కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలతో ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో... పిఠాపురం గొల్లప్రోలు మున్సిపల్ చైర్మన్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా నుంచి ప్రతిపాదించిన హై గ్లో ల్యాబ్ ఆన్ వీల్స్

**మొదటిపేజి తరువాయి**

పొందినటువంటి విద్యార్థులు అను భవమైన అధ్యాపకుల ద్వారా చుట్టుపక్కల ఉన్న పాఠశాలను సందర్శిస్తూ అక్కడ విద్యార్థులకు పరిశోధనా విషయాలనుపరికరాలద్వారా పిల్లలకు తెలుపుతూ వారిలో సైన్స్ పట్ల ఆసక్తి కలిగించే "హై–గ్లోల్యాబ్ ఆన్ వీల్స్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ఆర్ట్సకళాశాల ప్రిన్సిపల్‌డాక్టర్ రామచంద్ర రావు ఆధ్వర్యంలో హైగ్లో లాబాన్ వీల్స్ ను హంస ఐటీ సొల్యూషన్స్ అధినేత కె.వి రాంప్రసాద్ ఆర్థిక సహాయం హై గ్లో ల్యాబ్ ఆన్ వీల్స్ బస్సును గత ఏడాది నవంబర్ లో ప్రారంభించడం జరిగిందన్నారు.గత ఐదు నెలలుగా హైగ్లో కార్యక్రమంలో చుట్టుపక్కల చేస్తున్నారని తెలిపారు అంతేకాకుండా ఈ విద్యా సంవత్సరం 2024–25 గాను ప్రధానమంత్రి గారు ప్రకటించే అవార్డులలో ఇన్నోవేషన్ క్యాటగిరీలో జిల్లా స్థాయి నుండి హై గ్లో లాబాన్ వీల్స్ ప్రాజెక్ట్ ఎంపికగా రాష్ట్రస్థాయిలో ఈ ప్రాజెక్టు మొదటిగా ఎంపికై జాతీయ స్థాయికి చేరుకోవడం హర్షదాయకమని కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. జాతీయస్థాయిలో గుర్తింపు నేపథ్యంలో చివరి ప్రక్రియలో చివరి ఎంపికకు ఎంపికైన ఈ ప్రాజెక్ట్ ఉద్దేశ్యాన్ని వివరించేందుకు న్యూఢిల్లీలో ప్రజెంట్ చేయడం జరిగిందనీ తెలిపారు. హైగ్లో లాబాన్ వీల్స్ ప్రాజెక్ట్ ద్వారా కళాశాల స్థాయిలో అధ్యాపకులు శిక్షణ పొందినటువంటి విద్యార్థులు తమ పరిశోధనాత్మక అనుభవ జ్ఞానాన్ని ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పిల్లలకు నేర్పించి సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఈ హై గ్లో ల్యాబ్ ఆన్ వీల్స్ బస్సు ద్వారా సాధ్యం అవుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయడానికి, మరిన్ని ఆవిష్కరణ లకి హాయ్ గ్లోబస్ బహుకరించిన హైదరాబాదుకు చెందిన హంస ఐటీ సొల్యూషన్స్ అధినేత హై గ్లోబస్ కె.వి.రాం ప్రసాద్ కృషీ చేసిన తీరును వివరించడం జరిగిందన్నారు.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలోచదువుతున్న విద్యార్థులుకిగొప్పశాస్త్రవేత్తలుగా తీర్చి దిద్దడానికి ఈ ఆలోచన సరైనదిగా ఉంటుందని ప్రజెంటేషన్ సందర్భంగా వివరించినట్లు తెలిపారు. మొబైల్ సైన్స్ ల్యాబ్స్ ద్వారా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే ప్రయత్నం, సాధికారత కల్పించడం లక్ష్యం గా అడుగులు వేయడం జరుగుతోంది అని వివరించారు.

# ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవం

**రావులపాలెం,మేజర్‌న్యూస్** : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ శాసనసభ్యులు చిర్ల జగిరెడ్డి రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద వైయస్సార్సీపి జెండా ఆవిష్కరణ చేసి అనంతరం అక్కడి నుండి కొత్తపేట నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి వెళ్లి కొత్తపేట వెళ్లారు. ఈ సందర్భంగావీరు మాట్లాడుతు ఏనాడు కూడా ఇచ్చిన మాట కోసం ఎంతైనా చేసే మగాడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అని, ఒంటరిగా వచ్చి, పార్టీ పెట్టి, ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ముఖ్యమంత్రి అయ్యి, నేడు 40% ఓట్లుతో ఉంది అంటే అది జగన్ మోహన్ రెడ్డి సత్తా అని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసి సభ్యులు సాక ప్రసన్న కుమార్, బోనం సాయిబాబా, కూడుపూడి శ్రీనివాస్, తోరాటి లక్ష్మణరావు, తమ్మని శ్రీనివాస్, గున్నం రాంబాబు, మార్గాన్ని గంగాధర్, మన్యం బాను, బొక్క వెంకట లక్ష్మి, మల్లిడి రామిరెడ్డి, కప్పల నాగేశ్వరావు, సబ్బితి మోహన్ రావు, పెనుమాతచ్చా కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలి

– ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో ఎండాకాలంలో మంచినీటి ఇబ్బంది లేకుండా బోర్లు, మోటార్లు, వాటర్ ట్యాంకులు మరమ్మతులు ఉన్నవాటినివెంటనే మరమ్మతులు చేయాలని రంప చోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక ఐటీడీఏ సమావేశం హాల్లో అన్ని మండలాలకు సంబంధించిన ఆర్ డబ్ల్యు యస్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు, గ్రామ సచివాలయాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రతి గ్రామంలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రాజెక్ట్ అధికారి వర్క్ షాప్, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ జీవో నెంబర్ 569 నిబంధనలు ప్రకారం వేసవికాలంలో ప్రతి గ్రామంలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా హ్యాండ్ బోర్లు, వాటర్ ట్యాంకులకు సంబంధించిన మోటార్లు, వాటర్ ట్యాంకులు, వాటర్ పైపులు మరమ్మతులు ఉన్న వాటిని మరమ్మతులు వెంటనే చేయించాలని అదేవిధంగా కొన్ని గ్రామాలలో ఉన్న వాటర్ ట్యాంకులు క్లీన్ చేయించాలని ఆయన అన్నారు. ప్రతి మండలంలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా 2028 నాటికి ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో క్వాలిటీ వాటర్ సరఫరా చేసే విధంగా వాటర్ టెస్టులకు సంబంధించిన టెక్నాలజీలను ఉపయోగించాలని ఆయన అన్నారు. ప్రతి మండలంలో





బోర్లకు సంబంధించిన వివరాలు అందుబాటులో ఉంచాలని అదేవిధంగా ఈ వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని వాటర్ ట్యాంకులు ఉన్న గ్రామాలలో అదనముగా ఒక్కొక్క మోటారు అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు. త్రాగునీటికి ఇబ్బంది లేకుండా యాక్షన్ ప్లాన్ ప్రకారం సమస్యలు పరిష్కరించాలన్నారు. పిడబ్ల్యుఎస్ స్కీములకు సంబంధించిన డేటా సమర్పించాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో ఒక మనిషికి 15 లీటర్లు ఒక స్కీమ్ లో, అదేవిధంగా ఒక మనిషికి 30 లీటర్లు, 30 లీటర్ల నుంచి 40 లీటర్లు, 40 లీటర్ల నుంచి 55 లీటర్లు అదేవిధంగా మరి కొన్ని గ్రామాలలో ప్రతి మనిషికి 55 లీటర్ల పైన త్రాగునీరు సరఫరా జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో బోర్లు మరమ్మతులు చేయించే బాధ్యత సంబంధిత ఎంపీడీవోల పై ఉందని ఆయన అన్నారు. ఏజెన్సీలో ప్రతి 200 బోర్లకు ఒక మెకానిక్ అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఏజెన్సీలో అన్ని గ్రామాలలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చేసే బాధ్యత సచివాలయాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లుపై ఉందనన్నారు. త్రాగునీరు సరఫరా చేయుటలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు యస్. శ్రీనివాసరావు దొర, శ్రీనివాస్ విశ్వనాథ్, కె.ఆర్ విజయ, యం.బాపన దొర, యాదగిరి శ్వరరావు, రత్నకుమారి, ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ లు శివ, సుబ్బారావు. అన్ని మండలాలకు సంబంధించిన ఏఈలు, సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. అనంతరం ఏపీ ఈపీ డీసీఎల్ ఇంజనీర్లతో, పిఐయు ఇంజనీర్లతో, పంచాయతీరాజ్ ఇంజనీర్ల ద్వారా చేయుచున్న పనులపై ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ఈ సమావేశంలో ఏపీఈ పిడిసిఎల్ ఈఈ గాబ్రియల్, డిఈలు ఉమాశంకర్, పి.వెంకటరమణ, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే రాష్ట్ర అభివృద్ధి

– ఎంపీపీ గొల్లపల్లి




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** మహిళా సాధికారతతోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో అత్యుత్తమమైన పథకాలను అమలు చేస్తున్నారని ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి వెల్లడించారు. బుధవారం ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయం సమావేశం హాల్లో ఎంపీడీవో సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి నైపుణ్యత సాధించి తద్వారా జీవనోపాధిని పొందేందుకు వీలు కల్పించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. దీనిలో శిక్షణ పొందిన వారికి ప్రభుత్వం ఉచితంగా కుట్టు మిషన్ అందించడంతోపాటు వారి ఉపాధికి సహకరిస్తుంది అన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టిని సాధించాలని ఆయన సూచించారు. ఈ శిక్షణకు 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరములు లోపు బిసి మహిళలు అర్హులన్నారు. ఈ మండలంలో 72 మంది మహిళలు శిక్షణ పొందేందుకు అధికారులు రూపకల్పన చేశారని ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకెళ్లి బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం దేశం నాయకులు పసల సూరిబాబు, సూతి బూరయ్య, సూర్య ప్రకాష్, జ్యోతుల రామస్వామి,బస ప్రసాద్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

– పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ వంగా గీత



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** యువతకు, విద్యార్థులకు అండగా నిలిచేందుకే తమ అధినేత జగన్మోహన్ రెడ్డి యువత పోరు కార్యక్రమానికిపిలుపునిచ్చారని పిఠాపురం నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వంగా గీతా విశ్వనాథ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా తరలి వెళ్లారు. అంతకు ముందు ఆమె మీడియాతో మాట్లాడుతూ... ప్రస్తుత కూటమి ప్రభుత్వం యువతను, విద్యార్థులను మోసం చేసిందని, యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని, ఉద్యోగాల కల్పన చేపట్టాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు పూర్తిగా తక్షణమే విడుదల చేయాలన్నారు. గత ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలోసచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా యువతకు ఉద్యోగాలు కల్పన చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## కాకినాడ నగరపాలక సంస్థ

ఆర్.ఓ.సి. నెం. 225/2025 జి-1 తేదీ : 12.03.2025

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ఈ దిగువ తెలిపిన మాస్టర్ ప్లాను రోడ్లు అనగా 1. JNTUK స్టేడియం రోడ్డు. 2. మిలటరీ రోడ్డు. 3. వల్లభాయి రోడ్డు (గైడ్ హాస్పిటల్ రోడ్డు). 4.అశోక్‌నగర్ గోకులం రోడ్డు. 5. నాగేశ్వరరావు స్ట్రీట్. 6. మెయిన్ రోడ్డు (or) సుభాష్ రోడ్డు. 7. జగన్నాథపురం మెయిన్ రోడ్డు. 8. NFCL పైప్‌లైన్ రోడ్డు నందు భవిష్యత్తులో అభివృద్ధి చేయవలసిన రోడ్ల నిమిత్తం ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన స్థలములు అవసరమైయున్నందున ఆయా వ్యక్తులు ముందుకు వచ్చి పై తెలిపిన రోడ్ల విస్తరణలో పోవుచున్న స్థలములను నగరపాలక సంస్థకి స్వాధీనపరచుటకు తద్వారా వారికి ప్రత్యామ్నాయంగా నష్టపరిహారమునకు బదులుగా Transferable Development Right Certificate (TDRC) నకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని యున్నారు.

ఇందుపై ప్రస్తుతము అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No. 119 MA & UD, Dept Dt.28-03-2017, G.O.Ms.No. 180, MA & UD, Dept Dt.01-10-2020 మరియు తదుపరి ఉత్తర్వులు G.O.Ms.No.4, MA & UD, Dept Dt. 09.01.2025 లను అనుసరించి రోడ్డు విస్తరణకు కావలసిన స్థలమును స్వాధీనపరుచుకుని Transferable Development Right Certificate (TDRC) జారీ చేయుటకు అవకాశము కల్పించబడినది. మరియు సదరు Transferable Development Right Certificate జారీ చేయుటకు సదరు దరఖాస్తులను సవివరముగా పరిశీలించి ఈ క్రింది తెలుపబడిన దరఖాస్తుదారులకు Transferable Development Right Certificate ల కొరకు TDR కమిటీ వారి నిర్ణయమునకు లోబడి జారీ చేయబడునని తెలియజేయడమైనది.

| S. No. | Name of the Applicant | Location of the Site Affected | Survey Number | Extent Affected in Road Widening as per Master Plan / Area Development Plan (in Sq.m.) | Master Plan Road/Area Development Plan Road/ Connecting Road | Application Number/ date | Urban/ Rural | Re- marks |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | Yarlagadda Venkata Ramkumar | Stadium Road | 91/1 | 18.16 | Master Plan | 3123 | Rural | |
| 2. | Nallam Udaya Bhaskar | Stadium Road | 84 | 13.61 | Master Plan | 4207 | Rural | |
| 3. | Majety Padma Satya Lakshmi Naga Ratnam | Military Road | 129/1B PART | 80.51 | Master Plan | 7568 | Urban | |
| 4. | Thrimurtulu Chintakula | Vallabhai Street (Guide Hospial Road) | 10/1A | 28.99 | Master Plan | 9084 | Urban | |
| 5. | Nerella Harini | Ashok Nagar (Gokulam Road) | 187/3A PART | 18.92 | Master Plan | 7731 | Rural | |
| 6. | Badam Venkata Subrahmanyam | Nageswara Rao Street | 781 | 17.65 | Master Plan | 8589 | Urban | |
| 7. | Pydah Syamala | Subash Road or Main Road | 1201 | 95.95 | Master Plan | 8985 | Urban | |
| 8. | Majety Pavana Venkata Govindarajulu | Jagannadhapuram Main Road | 811 Part | 84.33 | Master Plan | 7567 | Urban | |
| 9. | Sri Chaitanya Educational Society Secretary and Correspondent | NFCL Pipe Line Road | 197/ 9C | 727.71 | Master Plan | 9118 | Urban | |
| 10. | Mohammed Suleman Sharief | Subash Road or Main Road | 202 Part | 7.48 | Master Plan | 9683 | Urban | |

పైన తెలిపిన దరఖాస్తుల విషయమై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి 07 రోజులలోగా ఈ క్రింది సంతకముదారునకు లిఖితపూర్వకముగా ఆఫీసు పనివేళలలో అందజేయవలసినదిగా కోరడమైనది.

సం./- భావన

కమిషనర్, కాకినాడ నగరపాలక సంస్థ

# విద్యుత్ స్మార్ట్ మీటర్లను తిరస్కరించండి



– ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం పిలుపు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని అవగాహన చేసుకోవడానికి, సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలు నిర్వహించడానికి రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలో గత రెండు రోజులుగా సాగుతుంది. ప్రజల నుండి అనేక సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. వాటిని సీపీఎం నాయకులు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ముఖ్యంగా ఇంద్రపాలెంలో ఇప్పటికే వ్యాపార సంస్థలకు విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించారని వాటి ఉద్దేశం వాటి పనితీరు ప్రజలకు అవగాహన లేక తీవ్ర ఆందోళనకు గురౌతున్నారని తెలిపారు. డిపాజిట్లు పేరుతో భారాలు ప్రారంభమయ్యాయని భవిష్యత్తులో పెరిగే విద్యుత్ బిల్లుల భారాలు తట్టుకోలేమని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా పార్టీ శాఖా కార్యదర్శి సిహెచ్ విజయ్ కుమార్ మట్లాడుతూ స్మార్ట్ మీటర్ల బిగింపు షాపులతో ప్రారంభమయ్యి తరువాత ఇళ్ళకు, వ్యవసాయ పంపుసెట్లకు బిగిస్తారని అయన తెలియజేశారు. మోడీ ప్రభుత్వం ఆదేశంతో రాష్ట ప్రభుత్వం అదానీతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా రాష్ట్ర వ్యాపితంగా 41 లక్షల 80వేల మీటర్లు బిగించబోతుందన్నారు. ఈ వ్యవహారమంతా ప్రభుత్వ విద్యుత్ శాఖకు సంబంధం లేకుండా అదానీ సంస్థకు అప్పగించడం భవిష్యత్ ప్రమాదాన్ని హెచ్చరించారు. దీనిపై అవగహన పెంచుకుని ప్రజలు వ్యతిరేకించాలని, స్మార్ట్ మీటర్ల బిగింపును అంగీకరించవద్దని విజయ్ కుమార్ పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొనే అనేక సమస్యలను యాత్ర బృందానికి వారు తెలియజేశారు. ఇంద్రపాలెంలో నీటి సమస్య దారుణంగా ఉందని పంచాయితీ సరఫరా చేస్తున్న నీటిని ఎవరూ తాగడం లేదని, వాడకం నీటిగా మాత్రమే ఉపయోగిస్తున్నామన్నారు. త్రాగునీరు కాకినాడ నుండి డబ్బులకు కొని తెచ్చుకుంటున్నామని తెలియజేసారు. శానిటేషన్ సమస్య తీవ్రంగా ఉండి దోమలు బెడద భరించరానిదిగా ఉందని ఆవేదన చెందుతున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ అమలు జరగక విద్యార్ధులు, తల్లితండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. టెర్మ్ ఫీజులు కట్టించుకోవడం, సర్టిఫికెట్లు కాలేజీలో ఇవ్వడం లేదన్నారు. డ్వాక్రా పేరుతో తీసుకుంటున్న రుణాలకు వడ్డీలు పెరిగి పోతున్నాయని, దొంగతనాలు కూడా పెరిగాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కారించాలని కోరుతున్నారు. ఈ సమస్యలపై సంబందిత అధికారులను కలిసి వినతులు ఇస్తామని తెలియజేశారు. ఈ యాత్రలో పార్టీ నాయకులు సిహెచ్.అజయ్ కుమార్, పెద్దింశెట్టి రామకృష్ణ, టి.రాజా, సూర్యం, వాసంశెట్టి చంద్రరావు, అనంత, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# నన్నయలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు

– వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ



**రాజానగరం, మేజర్ న్యూస్ :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నీటి ఎద్దడిపై రూరల్ వాటర్ సప్లై డిపార్టమెంట్ అధికారులతో మాట్లాడానని, నీటి ఎద్దడి నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు వీసీ తెలియజేస్తూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణంతో పాటు వసతి గృహాల్లో తన పరిశీలనలో గ్రహించిన ప్రధాన సమస్య నీటి ఎద్దడి అని, వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుందని అన్నారు. ప్రస్తుతం ఆదికవి నన్నయ యూనివర్సిటీలో రెండు బోర్లు పని చేస్తున్నాయని ఇంత పెద్ద క్యాంపస్ కు అవి సరిపోవడం లేదని, అదనంగా మరో మూడు బోర్లు వేయాలని రూరల్ వాటర్ సప్లై అధికారులు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.శ్రీనివాస్, ఆర్.డబ్ల్యూ.ఎస్. అసిస్టెంట్ ఇంజనీర్ వి.అవినాష్ లకు తెలియజేశానని అన్నారు. అలాగే విశ్వవిద్యాలయంలోని విద్యార్థుల తాగునీటి అవసరాల నిమిత్తం యూనివర్సిటీకి గ్రిడ్ ద్వారా తాగునీటిని అందించాలని కోరామన్నారు. అలాగే ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణం ఉన్న ప్రాంత భూభాగమంతా రాళ్ళు, సుద్ద ఉండడం వలన తరచూ బోర్లు మొరయిస్తున్నాయని, ఈ సమస్యలకు పరిష్కార మార్గాలు సూచించాలని పెర్కొన్నామన్నారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, దీనికి అధికారులు సహకరించాలని కోరామన్నారు.

# పట్టుచీర గ్రామానికి త్రీఫేస్ కరెంట్ లైన్ ఏర్పాటు చేయాలి

## – పిఓకి వినతి పత్రం



**ఎటపాక, మేజర్న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధి గ్రామాలలో పలు ప్రజా సమస్యలు తెలియజేస్తూ,పట్టుచీర గ్రామంలో సుమారు 100 కుటుంబాలు వారు నివసిస్తున్నారని, భూమి ఉన్నప్పటికీ సరైన నీటి ఆధారం లేక పంటలు పండట్లేదని, త్రీఫేస్ కరెంటు లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గతంలో ఎల్డబ్ల్యూ స్కీం ద్వారా గన్నవరం కిష్టవరం మీదుగా త్రీఫేస్ కరెంటు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారని, కన్నాపురం వరకు త్రీఫేస్ కరెంటు అందించారని, పట్టుచీర గ్రామం దాకా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి త్రీఫేస్ లైన్ వైరు లాగటం నిలిపివేశారనీ తెలియజేశారు.

రైతులు ఆర్థికంగా బలపడాలంటే త్రీఫేస్ కరెంట్ ఏర్పాటు చేయాలని ఐటిడిఏ ఏపీవో కి తెలుగుదేశం పార్టీ మండల ఎస్టీ సెల్ నాయకులు కణితి మధు, లక్ష్మీపురం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పెనుబల్లి సీతయ్య వినతి పత్రం అందించారు. తక్షణమే స్పందించి సంబంధిత విద్యుత్ అధికారులకు ఈ విషయాన్ని తెలియజేసి సమస్య పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో తెల్లం సత్యనారాయణ, సోందె వెంకటేష్, తెల్లం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలలో ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం డి ఎల్ పి ఓ ఎం బాలమణి సూచనల మేరకు పెద్దాపురం మండలంలోని జి.రాగ ంపేట గ్రా మ ం ప ం చా య ం తీ లో బుధవారం డివిజన్లోని స్థానిక శిక్షణా కేంద్రం నందు గ్రామ పంచాయతీలలో ఘన వ్యర్థాల నిర్వహ ణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డివిజనల్లో కోటనం దూరు, రౌతులపూడి మండల అభివృద్ధి అధికారులు, మరియు ఈఓపిఆర్డీ రెండు మండలాల 43 పంచాయతీ కార్యదర్శు లకు,43 గ్రీన్ అంబాసిడర్లకు స్వయంగా వారిచే చేయిస్తూ అవగాహన కల్పించడం జరిగింది స్థానిక ఈఓపిఆర్డీ,పంచాయతీ కార్యదర్శి, సిబ్బందికి, డీపీఆర్సీలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఇఒపి ఆర్డిబి.వి.రమణ, పంచాయతీ కార్యదర్శి డి సూర్యనారాయణ రెడ్డి, డిపిఆర్ సి కోఆర్డినేటర్స్ గణేష్, లక్ష్మణ్, పంచాయతీ సిబ్బంది వర్ధనపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన హౌసింగ్ అధికారులు

## – ఆగిపోయిన ఇంటి నిర్మాణ పనులకు చేయూత పట్ల కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

## – ఇంటి నిర్మాణ పనులను పూర్తి చేసేలా స్థైర్యం వచ్చింది – కే.నాగదుర్గ



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఆర్థిక ఇబ్బందుల వల్ల నిలిచి పోయిన ఇంటి నిర్మాణ పనులకు అందించిన రూ.50 వేలు ఆర్థిక సహాయం వల్ల మా స్వంత ఇంటి కల సాకారం కాబోతుండడం ఎంతో ఆనందాన్ని ఇస్తోందని బిసి కులానికి చెందిన కే నాగదుర్గ తెలియ చేశారు. మార్చి 12వ తేదీ బుధవారం పెరవలి మండలం కానూరు గ్రామానికీ చెందిన లబ్దిదారులను కలిసి వారికి ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం వివరాలు అధికారులు తెలియ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కానూరుకి చెందిన కే . నాగదుర్గా మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల్లో ఇంటి నిర్మాణ పనులను పూర్తి చేయడం సాధ్యం కాలేదని తెలిపారు. ఇప్పుడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందించిన 50 వేల రూపాయలతో ఇంటి నిర్మాణ పనులను పూర్తి చెయ్యగలం అనే నమ్మకంపెరిగిందన్నారు. బీసీ లకి రూ.50 వేలు ఆర్థిక సహాయం వల్ల ఇంటి నిర్మాణ పనుల కొరకు ముందుకి రావటం జరిగిందన్నారు . రాష్ట్ర ప్రభుత్వంకి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నట్లుతెలిపారు. పెరవలి మండల పరిధిలో ఇంకా ఇంటి నిర్మాణ పనులను పూర్తి చెయ్యవలసిన మొత్తం 266 లబ్ధిదారుల్లో ఎస్సీలు 119 ఎస్టీలు ఎనిమిది మంది , బీసీలు 139 మంది ఉన్నారన్నారు..

క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం వివరాలు తెలియ చేస్తూన్నట్లు అధికారులు తెలిపారు. గృహ లబ్దిదారులు ఈ అవకాశాన్ని తక్షణం సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి నిర్మాణ పనులను 2025 మే నెలాఖరు నాటికి పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎమ్. విక్టర్ బాబు , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం,మేజర్న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి బుధవారం విజయవాడకు చెందిన సోమిశెట్టి ఆంజనేయులు కుటుంబ సభ్యులు రూ.1,01,116లు విరాళంగా అందించారు.

వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

# అమ్మ ఆధ్యాత్మిక యాత్రపై సంకలనం - కృష్ణ కుమార్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అమ్మ కోరికను నెరవేర్చేందుకు తండ్రి కొనిచ్చిన పాత చేతక్ స్కూటర్‌పై సుమారు 93 వేల కిలోమీటర్లు అమ్మతో కలిసి ఆధ్యాత్మిక యాత్ర చేయడం నేటితరం యువకులకు మార్గదర్శకంగా ఉంటుందని సత్యదేవ మందిర వ్యవస్థాపకులు డాక్టర్‌యాతగిరి పరశు రామ్ అన్నారు. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా స్థానిక గోదావరిగుంట జర్నలిస్టులో కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ రమా సహిత సత్యదేవ మందిరానికి చేరుకొని కృష్ణకుమార్ తల్లి రత్నమ్మతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష ఆధ్వర్యంలో వారిరువురిని నూతన వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కృష్ణకుమార్ మాట్లాడుతూ మన దేశంలో మరియు భూటాన్, నేపాల్, మయన్మార్ దేశాలలో ఉన్న ఆధ్యాత్మిక క్షేత్రాలు, పుణ్యస్థలాలను వాటి విశేషాలను తల్లికి చూపిస్తూ వివరించడం జరిగిందని, పూరి క్షేత్ర దర్శనం అనంతరం కలకత్తాకు చేరుకొని అమ్మవారి దర్శనానంతరం తమ ఆధ్యాత్మిక యాత్ర ముగించడం జరుగుతుందని చెప్పారు. సుమారు ఆరు సంవత్సరాలుగా ఆధ్యాత్మిక యాత్రలోని విశేషాలను ప్రస్తావిస్తూ ప్రత్యేక పుస్తకాన్ని ముద్రించదలిచానని ఆయన తెలిపారు. యాత్రలో ఎన్నో చారిత్రక ప్రదేశాలతో పాటు ప్రముఖ దేవాలయాలను దర్శించుకోవడం జరిగిందని ఆయన వివరించారు. తండ్రి దక్షిణామూర్తి మరణానంతరం ఆయనకు కొనిచ్చిన స్కూటర్‌పైనే ఆధ్యాత్మిక యాత్ర నిర్వహించడం ద్వారా ఇరువురితో కలిసి భగవంతుని దర్శనం చేసుకున్నట్లు తాను భావిస్తున్నానని అన్నారు.

సమాజానికి ఉత్తరాధి మఠాధీశుడు శ్రీసత్యాత్మతీర్థ స్వామిజీ చేసిన ఆధ్యాత్మిక సేవ ద్వారా నేడు సమాజం ఆరోగ్యంగా వుందని అన్నారు. మైసూరు ఉత్తరాధిమఠంలో శ్రీధన్వంతరీ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారని, కోవిడ్ సమయంలో దేశవ్యాప్తంగా ధన్వంతరీ జపంతోపాటు హోమాలు చేయించి ప్రజలను కాపాడారని గుర్తు చేసారు. స్వామిజీ ఆశయాలను ఆచరణలో పెడుతూ ఈ ప్రాంతంలో దైవకార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించడాన్ని ఆయన ప్రత్యేకంగా కొనియాడారు.యాతగిరి మద్వేష్ మాట్లాడుతూ తల్లి కోరిక మేరకు 2018 జనవరి 16వ తారీఖున ప్రారంభించిన యాత్ర నేటికీ కొనసాగడం మాతృమూర్తి పట్ల ఉన్న భక్తి భావాన్ని గౌరవాన్ని తెలియపరుస్తుందని చెప్పారు. రామాయణం కాలం నాటి శ్రవణుడు వృత్తాంతం గుర్తుకొస్తుందని అన్నారు. ఇటువంటి వారిని సత్కరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు కార్యక్రమంలో తుంగమణి మౌనిక, రమామణి, రఘోత్తమ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో సమన్వయ సమావేశం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ ఆవిర్భావ బహిరంగ సభ బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు, లారీ యూనియన్ లీడర్స్‌తో కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ సమావేశం నిర్వహించారు.పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో ది.14-03-2025 న జరగబోయే జనసేన ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా, బుధవారం ఉదయం కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న వివిధ శాఖల ఉన్నతాధికారులు, యూనియన్ లీడర్లతో జిల్లా పోలీస్ కార్యాలయం నందు కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు వైద్య ఆరోగ్య విభాగం, రోడ్డు & భవనములు విభాగం, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, విద్యుత్ శాఖ, నేషనల్ హైవే, లారీ అసోసియేషన్ మరియు ఆటో యూనియన్ల నుండి హాజరయ్యారు. ఈ జనసేన ఆవిర్భావ బహిరంగ సభకు పెద్ద ఎత్తున జనసేన కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు శాంతిభద్రతలు మరియు ట్రాఫిక్ పరంగా ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేటట్లు, శాఖల మధ్య సమన్వయం ఉండుటకు ఈ సమావేశం నిర్వహించినట్లు



తెలిపారు. ఈ సమావేశమునకు అదనపు ఎస్పీ ఎఆర్ శ్రీనివాసరావు, కాకినాడ, పెద్దాపురం సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, డిఎస్పీ ఎఆర్ శ్రీహరి రావు, జిల్లా కార్యాలయాల్లో వివిధ భాగాల ఇన్స్పెక్టర్లు, లారీ యూనియన్ అసోసియేషన్, ఆటో యూనియన్ లీడర్లు పాల్గొన్నారు.

# 'యువత పోరు' పేరుతో కదం తొక్కిన వైఎస్ఆర్సిపి శ్రేణులు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న యువత పోరులో భాగంగా బుధవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ శ్రేణులు జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో కదం తొక్కారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ, గత తొమ్మిది నెలల కిందట అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమయిందని దుయ్యబట్టారు. విద్యార్థిని విద్యార్థులకు ఇవ్వవలసిన అమ్మ ఒడి కానీ స్త్రీలలో బస్సులకు ఉచిత ప్రయాణం కానీ నిరుద్యోగ భృతి కానీ అలాగే వచ్చిన ఒక నెలలో డీఎస్సీ భర్తీ కానీ చేయలేదని తెలుగుదేశం పార్టీపై ధ్వజమెత్తారు. ఇటువంటి వాటిని ప్రశ్నించకుండా కొంతమంది ఆవిర్భావ సభలు పెట్టుకోవడం సోచీయమని తెలిపారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు తీసుకుంటుంది తప్ప మిగతా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన చర్యలు తీసుకోవడంలేదని దుయ్యబట్టారు. రోడ్లు ఒకటే అభివృద్ధిలో భాగమని తెలుపుతూ అమరావతికి వేల కోట్లు వెచ్చిస్తూ బీద, బలహీన వర్గాలను చిన్నచూపు చూస్తోందని తెలిపారు.

తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే తమ నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారము ప్రజలకు ఈ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి చర్య పై తమ యొక్క నిరసన వినిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ మాజీ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, పిఠాపురం మాజీ శాసనసభ్యులు వంగా గీతా విశ్వనాథ్, వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు తోట నరసింహం, ముద్రగడ పద్మనాభం, దవులూరి దొరబాబు, రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, సుంకర శివప్రసన్న, గగరిన్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కాకినాడ బాలా త్రిపుర సుందరి ఆలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద పార్టీ జెండా ఎగురవేసి, అనంతరము వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, అక్కడ నుండి పెద్ద ఎత్తున కలెక్టర్ ఆఫీస్ కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బయలుదేరారు. అనంతరం అక్కడ తమ నిరసనను వ్యక్తం చేసి జిల్లా కలెక్టర్ సగిలి మోహన్ కు వినతిపత్రంఅందించారు.

# కాకినాడ ఐడిఏ ఆధ్వర్యంలో 'ప్రపంచ గ్లకోమా' దినోత్సవం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక రామారావుపేటలో ఉన్న జయంతి కంటి ఆసుపత్రిలో ప్రపంచ గ్లాకోమా దినోత్సవం సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి, గ్లకోమాపైన అవగాహన కల్పించారు. కాకినాడ ఐడిఏ కార్యదర్శి డా. అద్దాల మాట్లాడుతూ గ్లకోమా అనేది ఒక రకమైన కంటి వ్యాధి అని, ప్రస్తుతం ఈ వ్యాధికి మంచి వైద్యము అందుబాటులోకి వచ్చిందని, (గ్లకోమా) పైకేమీ అనుమానం రానీయకుండానే క్రమంగా చూపును హరించేస్తుందని అన్నారు. ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా. శ్రీకాంత్ మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని, గ్లాకోమా ఒక సంక్లిష్టమైన కంటి పరిస్థితి అని, కంటి లోపల ఉండే ఈ ఒత్తిడి కంటి లోపలి దృష్టి నాడిని దెబ్బతీస్తుందని, ఇది కంటి నుండి మెదడుకు దృశ్య సమాచారాన్ని ప్రసారం చేయడానికి బాధ్యత వహిస్తుందని, చికిత్స చేయకుండా వదిలేస్తే, గ్లాకోమా ప్రగతిశీల మరియు కోలుకోలేని దృష్టిని కోల్పోయేలా చేసి, చివరికి అంధత్వానికి దారితీస్తుందని అన్నారు. దృష్టి నష్టాన్ని నిరోధించడానికి వివిధ చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయి. చికిత్స యొక్క ప్రాథమిక ఉద్దేశ్యం ఇంట్రాకోక్యులర్ ప్రెజర్ (ఐఓపి)ని సురక్షిత స్థాయికి తగ్గించడం, తద్వారా ఆప్టిక్ నరాల దెబ్బతినే అవకాశం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.జయంతి, డా. చైతన్య, డా.సిరాజ్, డా.శ్రీవల్లి పాల్గొన్నారు.

# సౌర విద్యుత్ వినియోగం, ఉపాధి అవకాశాలపై ట్రైనింగ్



**రావులపాలెంమేజర్‌న్యూస్ :** కొత్తపేట నియోజకవర్గ నిరుద్యోగ యువతి, యువకులకు శుభవార్త అంటూ యువనాయకుడు ఎమ్మెల్యే బండారు తనయుడు సంజీవ్ ఒక ప్రకటన విడుదల చేసారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనలో భాగంగా సౌర విద్యుత్ వినియోగం. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం రావులపాలెంలో పది రోజుల పాటు జరగనున్నదని, ఈ శిక్షణ కార్యక్రమాన్ని మీ పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులకు సద్వినియోగం చేసుకునేలా కోరుతున్నామని,ఆసక్తి గల యువకులు,అర్హత గలవారి వివరాలు, బయోడేటా కింద తెలిపిన మెయిల్ ఐడీకి పంపించాల్సిందిగా కోరారు.

దీనికి ఐటీఐ, డిప్లొమా (ఎలక్ట్రికల్), బీటెక్ (ఈసీఈ /ఈఈఈ) విద్యార్హతలు అని, దరఖాస్తులకు చివరి తేదీ 15 మార్చి 2025 అని తెలిపారు. శిక్షణ తరగతులు నిర్వహించు స్థలం రావులపాలెం బాయ్స్ హై స్కూల్ అని, వివరాలకు 9603623868 ఫోన్ నెంబరుకు కాంటాక్ట్ చేయాలని తెలిపారు.

# వెంకన్న సన్నిధిలో ప్రముఖులు

**ఆత్రేయపురం,మేజర్ న్యూస్:** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారిని బుధవారం ఎన్‌సీసీ కన్స్ట్రక్షన్ చైర్మన్ జే.వి.ఎస్.ఎన్. రాజు కుటుంబ సభ్యులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వీరికి డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు స్వామివారి చిత్రపటం అందించారు.



# జనసేన జయకేతనం - రేపే ఆవిర్భావ భారీ సభ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 14న శుక్రవారం జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు జయకేతనం అని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నామకరణం చేశారు. ఈ విషయాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ బుధవారం కాకినాడలోని జనసేన కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి వెల్లడించారు. పిఠాపురంలోని చిత్రాడ గ్రామం వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్న జయకేతనం సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి జనసైనికులు, వీర మహిళలు తరలిరానున్నారని ఇంకా ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని మనోహర్ తెలిపారు. ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామన్నారు. తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు రాజా సూర్యరావు బహదూర్ పేరు పెట్టామని తెలిపారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు. రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన దొక్కా సీతమ్మ పేరు పెట్టామని వెల్లడించారు. ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెడతామన్నారు. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మనోహర్ పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని మనోహర్ అన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు. మార్చి 14న జరిగే ఈ సభలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని మనోహర్ వివరించారు. అనంతరం జయకేతనం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ అధ్యక్షుడు తోట సుధీర్, ఎమ్మెల్సీ పి.హరి ప్రసాద్, ఎమ్మెల్యేలు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ), బత్తుల బలరామకృష్ణ, గిడ్డి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, జన సైనికులు, నాయకులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

- డిఈఓ బ్రహ్మాజీరావు





**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ప్రత్యేక టెస్టులు నిర్వహించి పరీక్షలకు సిద్ధం చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

అనంతరంమధ్యాహ్న భోజన పదార్థాలను పరిశీలించి మెనూ సక్రమంగా అందజేయాలన్నారు. అనంతరం క్లస్టర్ సమావేశానికి హాజరై క్లస్టర్ పరిధిలో పనిచేస్తున్న ప్రైమరీ ఉపాధ్యాయులతో చర్చించడం జరిగింది. ప్రాథమిక స్థాయిలో కనీస అభ్యసన స్థాయిలు మెరుగుపరచాలని అందరూ కష్టపడి పని చేయాలన్నారు. ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు చప్పా సత్యనారాయణమూర్తి తదితరులు వున్నారు. అలానే 10వ తరగతి పరీక్ష పత్రాలను ఏజెన్సీ డీఈఓ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో భద్ర పరచడం జరిగింది. ఎం ఈ ఓ సూరయ్యరెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ప్రచార రథాలను ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు బాబు



సామర్లకోట,మేజర్న్యూస్ : గ్రామ గ్రామానికి ఆహ్వానం వెళ్లాలని ఉద్దేశంతో జనసేన ప్రచార రథాలను ప్రారంభించామని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. బుధవారం సామర్లకోట పట్టణం ఆంజనేయస్వామి ఆలయం వద్ద జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రతి ఇంటికి, ప్రతి ఊరికి ఆహ్వానం వెళ్లే విధంగా రూపకల్పన తయారు చేసారు. ప్రతి ఇంటికి ఆహ్వాన పత్రికలు పంపామని, అదేవిధంగా గ్రామ గ్రామానికి ఆటోల ద్వారా ప్రచార రథాలు పెట్టి మైక్ అనౌన్స్మెంట్ ద్వారా ప్రతి ఒక్కరికి వినిపించే విధంగా జనసేన ప్రచార రథాన్ని నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. 12వ ఆవిర్భావ సభ నియోజకవర్గ అబ్జర్వర్ కిరణ్ ప్రసాద్, నియోజకవర్గ నాయకులు ఆధ్వర్యంలో ఈ ప్రచార రథాలను ప్రారంభించారు. ఈనెల 14వ తేదీశుక్రవారం జరగబోయే ఆవిర్భావ సభకు రాష్ట్ర నలుమూల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భారీ సంఖ్యలో ప్రజలు, నాయకులు తరలి రావడం జరుగుతుందన్నారు. దీనికి వివిధ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ విజయోత్సవ సభకు తప్పనిసరిగా హాజరై పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని ప్రతి వినాలని బాబు కోరారు. సభా ప్రాంగణం వద్ద మహిళలకు, వృద్ధులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఫుడ్ కమిటీ ద్వారా ప్రతి ఒక్కరికి ఆహారమందేలా, అదే ఒంటికి చలవ చేసే విధంగా మజ్జిగ పుచ్చకాయలు, ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దీనిలో నియోజక వర్గంలోని ప్రజలంతా తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు.

## ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి సీనియర్ నాయకులకు ఆహ్వానం



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : చట్టపరమైన చట్రంలో ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి పరస్పర చర్య కోసం జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులను ఆహ్వానిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ఏవైనా పరిష్కరించని సమస్యల కోసం ఏప్రిల్ 30, 2025 నాటికి అన్ని జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల నుండి భారత ఎన్నికల సంఘం సూచనలను ఆహ్వానించడం జరుగుతోందని అన్నారు. ఈ రోజు రాజకీయ పార్టీలకు జారీ చేసిన వ్యక్తిగత లేఖలో, కమిషన్ ఏర్పాటు చేసిన చట్టానికి అనుగుణంగా ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి, పరస్పర అనుకూలమైన సమయంలో పార్టీ అధ్యక్షులు మరియు పార్టీ సీనియర్ సభ్యులతో పరస్పర చర్చను కూడా ఊహించిందని తెలియచేశారు. అంతకుముందు, గత వారం ఈసిఐ కాన్ఫరెన్స్ సందర్భంగా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్ని రాష్ట్రాలు/యూటీల సిఈవోలు, డిఈవోలు మరియు ఈఆర్వో లను రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా పరస్పర చర్చలు జరపాలని, అటువంటి సమావేశాలలో అందిన ఏవైనా సూచనలను ఇప్పటికే అమలులో ఉన్న చట్టపరమైన చట్రంలో ఖచ్చితంగా పరిష్కరించాలని ఆదేశించారు. వాటిపై మరియు మార్చి 31, 2025 నాటికి ఎన్నికల కమిషన్ చర్య నివేదికను సమర్పించాల్సి ఉందన్నారు. రాజ్యాంగం మరియు ఎన్నికల ప్రక్రియల యొక్క అన్ని అంశాలను కవర్ చేసే చట్టబద్ధమైన ఫ్రేమ్ వర్క్ ప్రకారం కమిషన్ గుర్తించిన 28 వాటాదారులలో రాజకీయ పార్టీలు కీలకమైన వాటాదారులలో ఒకటి. కమిషన్ రాజకీయ పార్టీలకు రాసిన లేఖలో ప్రజాప్రాతినిధ్య చట్టం 1950 & 1951, ఓటర్ల నమోదు నియమాలు, 1960 : ఎన్నికల నియమాల ప్రవర్తన, 1961, గౌరవనీయులైన సుప్రీంకోర్టు ఆదేశాలు మరియు భారత ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు, మాన్యువల్లు మరియు హ్యాండ్బుక్లు ( స్వేచ్ఛగా మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించడానికి వికేంద్రీకృత, బలమైన మరియు పారదర్శక చట్టపరమైన (ఫ్రేమ్ వర్క్)చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## సీఐడీ విచారణకు హాజరైన విజయసాయిరెడ్డి

- లోపలకు లాయర్లను కూడా అనుమతించని అధికారులు
- కాకినాడ పోర్టులో వాటాల బదిలీ కేసు
- విజయవాడలోని సీఐడీ రీజనల్ కార్యాలయానికి చేరుకున్న విజయసాయి
- కేసులో ఏ1గా వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ పోర్టులో వాటాలను అక్రమంగా బదిలీ చేయించుకున్నారనే కేసులో మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సీఐడీ విచారణకు హాజరయ్యారు. విజయవాడలోని సీఐడీ రీజనల్ కార్యాలయానికి కాసేపటి క్రితం ఆయన చేరుకున్నారు. విజయసాయి మినహా మరెవరినీ సీఐడీ అధికారులు లోపలకు అనుమతించలేదు. ఆయన వెంట వచ్చిన న్యాయవాదులను కూడా ఆపేశారు. వాటాల బదిలీ వ్యవహా రంలో సూత్రధారులు, పాత్రధారులపై విజయసాయిని సీఐడీ అధికారులు ప్రశ్నించనున్నారు.కాకినాడ పోర్టు అధిపతి కేవీ రావును బెదరించి అక్రమంగా వాటాలను తీసుకున్నారనే అభియోగాలతో ఈ కేసు నమోదయింది. ఈ కేసులో ఏ1గా వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి, ఏ2గా విజయసాయిరెడ్డి, ఏ3గా శరత్ చంద్రారెడ్డి ఉన్నారు. ఇదే కేసులో విజయసాయిని ఇప్పటికే ఈడీ విచారించింది. తాజాగా బుధవారం ఆయనను సీఐడీ విచారిస్తోంది. ఇటీవలే వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో నేటి సీఐడీ విచారణలో విజయసాయి ఏం చెబుతారనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## ప్రజల నుంచి పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

- వైఎస్ఆర్సీపీ ఇన్చార్జి తలారి వెంకటరావు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** ప్రజల నుంచి పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని కొవ్వూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇన్చార్జి తలారి వెంకటరావు అన్నారు. బుధవారం వైఎస్ఆర్సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ అధికారం చేపట్టిన 100 రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ది అన్నారు. కులాలకు, మతాలకు అతీతంగా పేదలకు సంక్షేమం అందించిన పార్టీ వైఎస్ఆర్సీపీ అన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివ రామకృష్ణ, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కంఠమణి రమేష్ బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలు, రేషన్ షాపులు, ఎంఎస్ ఎల్పాయింట్లు తనిఖీ



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరులో పలు పాఠశాలలను, రేషన్ షాపులు, చాగల్లులోని ఎమ్ఎస్ ఎల్పాయింట్ను తనిఖీ చేశారు. కొన్యూస్వ్వూరు రాజీవ్ కాలనీ మరియూలో అంగన్వాడీ సెంటర్ స్టాక్లో అవకతవకలు ఉండడంతో మెమో ఇవ్వమని ఐసీడీఎస్ పీడీ కే. విజయ కుమారి ని ఆదేశించారు దేవరపల్లి లో బీసీ గర్ల్స్ ప్రీ మెట్రిక్ హాస్టల్ ను బీసీ బాయ్స్ హాస్టల్ ను మరియు చేనెగూడెం లో ఎస్సీ వెల్ఫర్ ను సందర్శించి మెనూ ప్రకారం ఆహారంపెట్టాలి అని అక్కడి సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఇన్చార్జి డిహెచ్ఓ నాగ ఆంజనేయులు, డి ఎమ్ పౌర సరఫరాలు టి. రాధిక, జిల్లా మహిళా స్త్రీ సంక్షేమ అధికారి కె విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సామర్లకోట టిడ్ కో ప్లాటుల్లో చోరీలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలోని పిఠాపురం రోడ్డులో ఉప్పువారి సత్రం ఎదురుగా నిర్మించిన టిడ్ కో గృహ సముదాయాల్లో వరుస చోరీ లు జరుగుతున్నాయి. పట్టణానికి దూరంగా జన సంచారం లేని ప్రాంతంలో ఈ గృహ సముదాయాలు ఉండటంతో ఇక్కడ దొంగలు రెచ్చిపోతున్నారు. కొద్దిపాటి కుటుంబాలు మాత్రమే ఇక్కడ ప్లాటుల్లో నివాసం ఉంటుండగా రాత్రి సమయాల్లో వారు దొంగల భయంతో హడలెత్తి పోతున్నారు. భయట ఉంచిన వాహనాల నుంచి పెట్రోలును సైతం వదలకుండా చోరీ కి పాల్పడుతున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా టిడ్ కో గృహాలను ప్రభుత్వం పేదలకోసం నిర్మించింది. దశాబ్ద కాలం గాడిచినా గృహ దాముదాయాలకు పార్టీల రంగులు మారుతున్నాయి హానీ పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు ప్లాట్ లు అందలేదు. దానికి అనేక కారణాలను అధికారులు చెబుతున్నా ఇప్పటికీ చాలా ప్లాట్ లు ఖాళీగానే ఉన్నాయి. ఇలా ఉండగా మూడేళ్ల క్రితం కరోనా మహమ్మారీ విస్తృతంగా ప్రభలిన కారణంగా ఇదే గృహ సముదాయాల్లో కరోనా రోగులకు వైద్య సేవలు అందించేందుకు గానూ పలు ప్లాటులను కోరంటైన్ వార్డులుగా సిద్దపరిచారు. దానిలో భాగంగా ఫ్యాన్ లు, లైట్లు త్రాగునీరు వంటి సదుపాయాలని ఏర్పాటు చేశారు. అయితే తదుపరి కరోనా కేసులు తగ్గుముఖం పట్టడంతో కోరంటైన్ కేంద్రం ఏర్పాటు ప్రతిపాదనలు విరమించు కున్నారు. ఆ సమయంలో ప్లాటుల్లో ఎవరూ నివాసం ఉండటానికి ఇష్టపడక పోవడంతో రాత్రి సమయాల్లో ప్లాటుల్లో ఉన్న ఫ్యాన్ లు లైట్ లు దొంగలు ఇప్పుకుని పోయారు. అంతటితో ఆగకుండా ప్రస్తుతం దొంగలు వారి చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతం ప్రజలు నివాసం ఉండని ప్లాటులను ఎంపిక చేసుకుని దొంగలు ఇంటి వైరింగ్ కోసం ఏర్పాటు చేసిన స్విచ్ బోర్డులు, విద్యుత్ వైర్లు, ఫ్లంబింగ్ కు సభందించిన విలువైన సామాగ్రిని దొంగిస్తున్నారు. ఇలా ఈమధ్య కాలంలో 5 ప్లాటుల్లో సామాగ్రీ దొంగల పాలైనట్టు స్థానికులు అందించిన సమాచారం ప్రకారం తెలుస్తోంది.లి

–పోలీస్ నిఘా ఉన్నా ఫలితం సూన్యం :

ఇదే టిడ్ కో ప్లాటుల్లో దొంగలు రాత్రిసమయాల్లో మహిళలను, పిల్లలను బెదిరించి వారివద్ద సెల్ ఫోన్లు లాక్కుని భయాందోళనాలకు గురించేస్తుండగా కొద్ది వారాల క్రితమే స్థానిక సిఐ కృష్ణభగవాన్ సిబ్బంది అక్కడి ప్రజలకు దైర్యం చెప్పడంతో పాటు నైట్ పెట్రోలింగ్ సిబ్బందితో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినా ఈ చోరీలు ఆగడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఈ చోరీల విషయంలో మున్సిపల్, పోలీస్ అధికారులు స్పందించి అరికట్టాలని, ఇప్పటికే నిర్వహణ లోపంతో సిద్ధిలావస్థకు చేరుకుంటున్న ప్లాటులను లబ్ధిదారులకు అందించి పట్టణానికి దూరంగా ఉన్న టిడ్ కో ప్రజలకు రక్షణ కల్పించాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన రైల్వే జీఎం



**సామార్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట రైల్వే స్టేషన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను దక్షిణ మధ్య రైల్వే జీఎం అనిల్ కుమార్ జైన్ పరిశీలించారు. బుధవారం ఉదయం ప్రత్యేక సెలాన్ రైల్లో జి. ఎం అనిల్ కుమార్ సామర్లకోట చేరుకున్నారు.రూ.25.37 కోట్లతో సామర్లకోట రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేస్తున్న విషయం విధితమే.కాగా స్టేషన్ కి సంబంధించి ప్లాట్ ఫామ్ విస్తరణ, అభివృద్ధి, ప్లాట్ ఫామ్ సుందరీకరణ పనులను, వెయిటింగ్ హాల్ అభివృద్ధి, స్టేషన్ విద్యుద్దీకరణ, ఎస్కలేటర్, టాయిలెట్స్ అభివృద్ధి పనులను, స్టేషన్ ఆవరణను రైల్వే సూపరిండెంట్ రమేష్ తో కలిసి పరిశీలించి పలు సూచనలను జిఎం అనిల్ కుమార్ జైన్ చేశారు. అంతకుముందు కాకినాడ రైల్వే స్టేషన్ సంబంధించి అభివృద్ధి పనులను పరిశీలించి సామర్లకోట చేరుకుని రైల్వే స్టేషన్లో సందర్శించి అనంతరం విజయవాడ వైపు బయలుదేరి వెళ్లారు.

## మహాసేన రాజేష్ తండ్రికి ఎంపీ సానా సతీష్ బాబు ఘన నివాళి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పితృ వియోగంతో బాధపడున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ని పార్లమెంట్ సమావేశాల కోసం ఢిల్లీలో ఉన్నలో సానా సతీష్ బాబు ఫోన్లో పరామర్శించారు. వారి సూచనలమేరకు మాజీ జిల్లా పరిషత్ ప్రతిపక్ష నేత, తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంట్ ఎన్నికల కోర్డినేటర్ తోట నవీన్, జిజిహెచ్ సభ్యులు మేకా లక్ష్మణమూర్తి ఉత్తరకంచి గ్రామంలో వారి స్వగృహం నందు రాజేష్ తండ్రి సరిపల్లి సాదు సుందర్ సింగ్కి ఘన నివాళిర్పించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ కొమ్ముల కన్నబాబు, ఇళ్ళ అప్పారావు, గ్రామ సర్పంచ్ మంతిన శ్రీను, మాజీ ఎంపీపీ కంచుమర్తి రాఘవ, కె.నల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్హెచ్ 16 పై బ్లాక్ స్పాట్లను గుర్తించిన డీఎస్పీ మురళీమోహన్




**ఆలమూరు, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పి బీ కృష్ణారావు ఐపీఎస్ ఆదేశాలతో రోడ్డు సేఫ్టీలో భాగంగా ఎక్కువగా యాక్సిడెంట్లు జరిగే ప్రదేశాలను, బ్లాక్ స్పాట్లుగా గుర్తించి యాక్సిడెంట్లు నివారణ చర్యలపై కొత్తపేట డిఎస్పి ఎస్ మురళీమోహన్ సంసిద్ధమయ్యారు. దీనిలో భాగంగా ఆలమూరు మండలంలోని చెముడు లంక నుంచి గోపాలపురం వరకు ఉన్న జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటి వద్ద తీసుకొని చర్యలపై రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ టౌన్ సిఐ శేఖర్ బాబు లతో చర్చించారు . అదేవిధంగా రావులపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సీసీ కెమెరాలు ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాలను పరిశీలించి చుట్టుపక్కల ప్రదేశాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి చర్చించారు.ఒక వారం రోజులలో తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## పభుత్వ బాలుర పర్యవేక్షణ గృహాన్ని సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీ లక్ష్మి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** బుధవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీ లక్ష్మి ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహాన్ని సందర్శించి వసతులను పరిశీలించారు. పర్యవేక్షణ గృహంలో ఉన్న బాలురతో మరియు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉచితంగా న్యాయవాదిని పొందడం వారి హక్కు అని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారికి అందిస్తున్న సేవల గురించి వివరించారు. వసతి గృహములో ఎటువంటి సమస్యలున్నా, ఎటువంటి న్యాయ సహాయం కావాలన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలన్నారు. మోసపూరితమైన వ్యక్తుల ప్రలోభాలలో పడకుండా తెలివిగా వ్యవహరించాలని చెప్పారు. ఆలోచన లేకుండా చేసే పనుల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని కార్యదర్శి శ్రీలక్ష్మి అన్నారు. బాలురతో స్నేహపూర్వకంగా ఉండాలని, వారికి మంచి ఆహారాన్ని అందించడంతో పాటు వారికి ఎలాంటి వైద్య సహాయం అవసరమైన వెంటనే చర్యలు తీసుకోవాలని సిబ్బందితో చెప్పారు. అనంతరం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి. ఎన్. శ్రీ లక్ష్మి కోటిపల్లి బస్ స్టాండ్ సమీపంలో ఉన్న బి.సి.బాలికల సమీకృత సంక్షేమ వసతి గృహము నందు నల్సా వారి "బాల బాలికలకు స్నేహపూర్వక న్యాయ సేవలు మరియు వారి సంరక్షణ పథకం, 2024చి, మంచి చెడు స్పర్శల గురించి మరియు "పోక్సో చట్టం, 2012" పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీ లక్ష్మి విద్యార్థులకు సేవాధికార సంస్థల చట్టం, 1987" చట్టాల పై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ తోటి వారితో స్నేహపూర్వకంగా, సోదరభావంతో మెలగాలని, ఆకతాయి పనులకు, చెడు స్నేహలకు దూరంగా ఉండాలని చెప్పారు. తమ పనుల వల్ల కానీ మాటల వల్ల కానీ ఎదుటి వారికి ఇబ్బంది కలిగించరాదని అలా చేసిన వారికి కఠిన పరిణామాలు ఎదురవు తాయని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. నల్సా వారి "బాల బాలికలకు స్నేహపూర్వక న్యాయ సేవలు మరియు వారి సంరక్షణ పథకం, 2024" ద్వారా పిల్లలకు అందిస్తున్న న్యాయ సేవల గురించి వివరిస్తూ పిల్లలకు ఎలాంటి సమస్యలున్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలని చెప్పారు. బాల బాలికలు దేనికి భయపడకూడదని, తమ పట్ల అఘాయిత్యాలు జరకుండా అప్రమత్తంగా ఉండాలని, అన్యాయం జరిగితే ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.ంచి చెడు స్పర్శలకు తేడాను తెలియజేస్తూ విద్యార్థులకు కొన్ని మెళకువలు పై అవగాహన కల్పించరు "పోక్సో చట్టం, 2012" గురించి వివరించారు.

## మరిడమ్మ అమ్మవార్కి పంచామృతాభిషేకం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు బుధవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవార్కి మండపంలో జన్మ నక్షత్రం మఖ నక్షత్రం సందర్భంగా పంచామృతాభిషేకం, పసుపు, కుంకుమ, చందనం, విభూదిలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించి, అనంతరం స్వర్ణ, రజతాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళల ఇంటి స్థలాలకు దరఖాస్తులు స్వీకారం



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేద గిరిజన మహిళలకు ఇంటిస్థలాలు ఏర్పాటు చేయుటకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం తెలిపారు.బుధవారం స్థానిక ఐటీడీఏ సమావేశం హాల్లో అన్ని మండలాల తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్లు, మండల సర్వేయర్లు, మండ రెవిన్యూఇన్స్పెక్టర్లు,అన్ని మండలాలకు సంబంధించిన వీఆర్వోలతో నిరుపేద గిరిజన మహిళలకు ఇంటి స్థలాలు ఏర్పాటు చేయుట, రీ సర్వే గురించి చర్చించుట, నేషనల్ హైవే 516ఇ లో రోడ్డుకు ఇరువైపులా భూములు, ఇండ్లు, చెట్లు, ప్రభుత్వ భూములు నష్టపోయిన వాటిని నష్టపరిహారం చెల్లించే విధంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్‌కలెక్టర్ కెఆర్.కల్పశ్రీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ జీవోలు నెంబర్ 367, 30,23 నిబంధనల ప్రకారం నిరుపేద మహిళలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి స్థలాలు మంజూరు చేయుటకు ఒకటి నుండి ఏడు ఫారములు ఇంటి స్థలములు లేని దరఖాస్తుదారులు నింపిన తర్వాత మండలానికి సంబంధించిన అధికారులు యాప్‌లో అప్లోడ్ చేసిన అనంతరం జిల్లా కలెక్టర్ వారికి అనుమతి కొరకు పంపడం జరుగుతుందని ఆయన అన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిరుపేద గిరిజన మహిళలకుఆధార్ కలిగి ఉన్న అదేవిధంగా ఏవిధమైన ఇంటి స్థలం లేని వారికి మూడు సెంట్ల ఇంటి స్థలం పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. నిరుపేదలను గుర్తించే విధంగాగ్రామ సభల ద్వారా తీర్మానాలు చేయించాలని ఆయన అన్నారు. నిరుపేద గిరిజన మహిళలకు బిపిఎల్ అయ్యుండి సంవత్సరానికి ఒక లక్ష 20 వేల రూపాయల ఆదాయం కలిగియున్న వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని ఆయన అన్నారు. నేషనల్ హైవే 516ఇ సంబంధించిన బాధితులకు పూర్తిస్థాయిలో అన్ని పరిశీలించిన తర్వాతే మార్చి 31 నాటికి పెండింగ్ లో ఉన్న వాటిని పూర్తిచేయాలని ఆయన అన్నారు. మారేడుమిల్లి పరిసరాల ప్రాంతంలో అనుమతులు లేకుండా రిసార్ట్స్ ఏర్పాటు చేసే వారికి నోటీసులు జారీ చేయాలని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్పశ్రీ మాట్లాడుతూ ఇంటి స్థలములు లేని నిరుపేద గిరిజన మహిళలకు ఇండ్లు స్థలం ఏర్పాటు చేయుటకు వీఆర్వోలకు పది రకాలైన జీవోలకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీలో ఒక కుటుంబంలోనీ యజమాని పేరు మీద ఉన్న భూములు వారసులు మ్యూటేషన్కు ఒక్కొక్క మండలంలో ఎన్ని చేసినవి ఇంకా ఎన్ని పెండింగ్లో ఉన్నవి ఆమె ఆరా తీశారు. ప్రతి మండలంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పోషణ్ అభియాన్ పథకం అమలు చేయుటకు దరఖాస్తు సమర్పించిన పుట్టిన పిల్లలకు బర్త్ సర్టిఫికెట్లు రిజిస్ట్రేషన్ చేసిన వెంటనే మంజూరు చేయాలని ఆమె అన్నారు అదేవిధంగా ఒక్కొక్క మండలంలో బర్త్ సర్టిఫికెట్లు ఎన్ని పెండింగ్లో ఉన్నవి ఆమె ఆరా తీశారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వ ఆర్డర్లు సంబంధిత తాసిల్దార్లు అందరు సిబ్బందికి తెలియజేయాలని ఆమె అన్నారు. అన్ని మండలంలోని గ్రామాలలో ప్రభుత్వ భూములు ప్రైవేట్ భూములు వేరువేరుగా సర్వే చేసిన వాటి జాబితా సమర్పించాలని ఆమె అన్నారు. 141 గ్రామాలకు సంబంధించిన ప్రభుత్వ భూముల జాబితా సమర్పించాలని ఆమె అన్నారు అదేవిధంగా మ్యూటేషన్ సంబంధించిన వివరాలు మండలాల వారికి సమర్పించాలని ఆమె అన్నారు. రీ సర్వే కి సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు సమర్పించాలని ఆమె అన్నారు. ఏజెన్సీలోని నిరుపేద గిరిజనులకు మూడు సెంట్లు భూమి అర్హులైన వారిని గ్రామ సభల తీర్మానాలతో గుర్తించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారిని లక్ష్మీ రమణి, తాసిల్దారులు పి.రామకృష్ణ, కరక సత్యనారాయణ, బాలాజీ, సిహెచ్ శ్రీనివాసరావు, కె.సూర్యనారాయణ, వేణుగోపాల్, ఏ సత్యనారాయణ, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, అన్ని మండలాలకు సంబంధించిన మండల సర్వేలు, డిప్యూటీ తాసిల్దారులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, అన్ని మండలాలకు సంబంధించిన వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీ మీట్-సంకల్ప్

- హాజరైన పారిశ్రామిక వేత్తలు
- పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యం
- జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో, నైపుణ్య సమీకరణ మరియు జ్ఞాన అవగాహనలతో జీవనోపాధుల పెంపుదల ధ్యేయంగా " సంకల్పం" పేరుతో నేడు ఇండస్ట్రీ మీట్ జే ఎన్ రోడ్డులోని ప్రవేటు సమావేశ మందిరం వేదికగా ఒక రోజు కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయా పరిశ్రమలకు కావలసిన నైపుణ్యం పెంచే ప్రయత్నం లో వారి సూచనలు సలహాలు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. స్థానిక యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం జిల్లా యంత్రాంగం, పరిశ్రమల మధ్య సమన్వయం సాధించడం ముఖ్యం అన్నారు. పరిశ్రమలు పేర్కొన్న అంశాలను గుర్తించి ఆ మేరకు మెరుగైన శిక్షణాకార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఇండస్ట్రీ మీట్ కు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాయుడు అధ్యక్షత వహించడం జరిగింది. పలు ఇండస్ట్రీల ప్రతినిధులు మరియు మానవ వనరులు ఎగ్జిక్యూటివ్ లు వివిధ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, జిల్లా పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటిఐ ప్రిన్సిపల్, అసిస్టెంట్ డైరెక్టర్ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ధవలేశ్వరం, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ రామన్ శ్రీవనిధర్ రామన్ , జిల్లా ఉపాధి కల్పనాధికారి హరిచంద్ర ప్రసాద్, యంగ్ ప్రొఫెషనల్ సిహెచ్ రాజ్ కుమార్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి వి డి జి మురళి లుతదితరులు పాల్గొన్నారు.

ఈ ఇండస్ట్రీ మీట్ నందు ఉదయం సభానంతరం ప్యానల్ డిస్కషన్ సెషన్ నిర్వహించడం జరిగింది. సర్వా రాయ షుగర్స్ ప్రతినిధి రాజ్ కుమార్, ఆటో మోటివ్ మ్యానుఫ్యాక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి- అశోక్ కుమార్, వరుణ్ మోటార్స్ ప్రతినిధి-.సుబ్బారావు ఎంప్లాయబిలిటీ స్కిల్ సెంటర్, గవర్నమెంట్ కాలేజీ, రాజమండ్రి ప్రతినిధి శ్రీ యర్రా రాము, నవతా ట్రాన్స్పోర్ట్ ప్రతినిధి వేదవ్యాస్ ప్రభృతులు పాల్గొని ఆయా పరిశ్రమ లకు కావలిసిన నైపుణ్యాలపై వారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు తెలియ చేయడం జరిగింది.

ఈ సభా కార్యక్రమం నకు సమన్వయ కర్తగా బేదంపూడి బాబు వ్యవహరించగా, ప్రియా వందన సమర్పణ చేయగా తూర్పు గోదావరి జిల్లా నలుమూలల నుండి నైపుణ్య అభివృద్ధి సమన్వయ కర్తలు జిల్లాలోని స్కిల్ హబ్ నుండి స్కిల్ కాలేజ్ నుండి హాజరు కాగా ఇండస్ట్రీస్ మీట్ జయప్రదమైంది. ఈ సభలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ కొవ్వూరు ప్రిన్సిపల్ శ్రీమతి సునీత ను నైపుణ్య అభివృద్ధి సంస్థ ఉద్యోగ అవకాశాల కోసం నైపుణ్యం పెంచే అంశాల కలయికతో కూడిన శిక్షణలతో యువత కు నియామకాలు కల్పించి నందుకు, సర్వారాయ షుగర్స్ ప్రతినిధి రాజ్ కుమార్‌ను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా స్కిల్ హబ్ కు అందించిన సేవలు గుర్తించి పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి డి జి మురళి సంస్థ తరపున జ్ఞాపికలతో పారిశ్రామిక వేత్తల ప్రతినిధులను సత్కరించారు.

## లక్ష్మీపురం శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో విగ్రహ ప్రాణప్రతిష్ట 7వ వార్షికోత్సవం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి జిల్లా మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగి 6వ వార్షికోత్సవం పూర్తి అవుతున్న సందర్భంగా మార్చి 12 బుధవారం అంగరంగ వైభవంగా వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమి టీ వారు ఉదయం ఆంజనేయస్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అంకురార్పణ, దీపారాధనలతో పూజలు నిర్వహించి, ఆలయ పూజా రి జక్కుల శంకర్ ఆధ్వరంలో హనుమాన్ చాలీసా పారాయణం, రుద్ర సూక్తం, ఫల పంచామృతాలు, 14 రకాల ద్రవ్యాలతో స్వామివారికి విశేష అభిషేకం, 108 కలశాలతో, తమలపాకులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలను, తదనంతరం ఆలయం కమిటీ వారిచే నిర్వహించబడిన అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు నవనాసి శ్రీను, గళ్ళ సముద్రం, వాంశెట్టి కిట్టయ్య, వాసం ధర్మయ్య, రాము, బూర హరి, రాము (భద్రాచలం), పూనెం దుర్గ, బుద్దుల జానకి, బుద్దుల నాగేష్ స్వామి, గళ్ళ శివ తదితరులు పాల్గొన్నారు.

## క్లాప్స్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు

- ప్యాడ్‌లు, పెన్‌లు పంపిణీ



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** బుధవారం పెద్దాపురం పట్టణంలోని క్లాప్స్ ఆధ్వర్యంలో సెక్రటరీ రెవ.నాగ శ్రీనివాస్ జేమ్స్ అధ్యక్షతన కల్వరి మిరాకిల్ చర్చ్ ప్రాంగణంలో క్లాప్ అధ్యక్షులు రెవ.జి.సత్యానందం, బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ రెవ.డా.జి.ఆర్.ఇమ్మానుయేల్ రాజు కుమారుడు పాస్టర్ జి.జాన్ మోజెస్ దాస్, ఉపాధ్యక్షులు ఎల్.జ్ఞానానందంల చేతుల మీదుగా పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్సిల్స్, స్కేల్స్, ఎరేజర్స్, రబ్బర్స్, పెన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ రెవ.డా.బి.ఎస్.పి.రావు, జిల్లా వైస్‌ప్రెసిడెంట్ మరియు కన్వీనర్ బిషప్ డా.సి.బి.ఐ.సుకుమార్, సలహాదారులు రెవ.డా.ఎన్.భాస్కరరావు, వ్యవస్థాపకులు రెవ.డా.లంక పురుషోత్తమ దాస్, రీజనల్ మెంబర్ రెవ.చందూ స్టీఫెన్, కోశాధికారి బ్రదర్ ఎన్.సుకుమార్ సహాయం, రెవ.జి.జె.విల్సన్, పాస్టర్ వి.బాబూ ఇమ్మానుయేల్, పదవతరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు శిక్షణ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి ఆధ్వర్యంలో రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి(బుజ్జి)గారు. శిక్షణా కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం దాల్వా సాగు కోత దశకు చేరుకున్నందున ధాన్యం కొనుగోలు సిబ్బంది అందరూ రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించి ప్రతీ రైతూ కనీస మద్దతు ధర పొందే విధంగా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎం.ఎస్.ఒ జి.రవి,సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ ఎస్.దుర్గాప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ సివిల్ సప్లై పి. నాగ ప్రసాద్, అన్ని గ్రామాల వి.ఆర్.ఓలు , రైతు సేవా కేంద్రాల ఇంచార్జులు, ధాన్యం కొనుగోలు సిబ్బంది పాల్గొన్నారు.